# మధ్యయుగ దక్షిణ భారత రాజవంశాలు

1. విజయనగర సామ్రాజ్యం ఆవిర్భవించిన సంవత్సరం?
జ. క్రీ.శ.1336

2. ఏ ఢిల్లీ సుల్తాన్ కాలంలో విజయనగర సామ్రాజ్యం స్థాపించారు?
జ. మహ్మద్ బీన్ తుగ్లక్

3. విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించిన వారు?
జ. హరిహర రాయలు, బుక్క రాయలు

4. విజయనగర సామ్రాజ్యం ఏ నది ఒడ్డున నెలకొల్పారు?
జ. తుంగభద్ర

5. హరిహర, బుక్కరాయులు ఎవరి సహాయంతో సామ్రాజ్యాన్ని స్థాపించారు?
జ. విద్యారణ్య స్వామి

6. విజయనగర సామ్రాజ్యం, బహ్మనీ సామ్రాజ్యానికీ మధ్య విభేదాలకు కారణమైన ప్రాంతం?
జ. రాయచూర్ దో ఆబ్

7. హరిహర, బుక్కరాయల వంశం?
జ. సంగం

8. అబ్దుల్ రజాక్ అనే పర్షియా రాయబారి ఏ విజయనగర రాజు కాలంలో రాజ్యాన్ని సందర్శించాడు?
జ. రెండవ దేవరాయులు

9. తుళువ వంశంలో అగ్రగణ్యుడు?
జ. శ్రీ కృష్ణ దేవరాయలు

10. విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన వంశస్థులు(వరుసగా)?
జ. సంగమ – సాళువ – తుళువ – అరవీటి

11. పోర్చుగీస్ వారితో సంధి చేసుకొని విజయనగరానికి మేలుజాతి అశ్వాలను తెప్పించుకున్న రాజు?
జ. శ్రీ కృష్ణ దేవరాయలు

12. శ్రీ కృష్ణ దేవరాయల పాలనా కాలం?
జ. క్రీ.శ.1509 నుంచి 1529 వరకు

SAKSHI

13. సింహాచల క్షేత్రంలో విజయ స్తంభాన్ని నాటిని విజయనగర రాజు?

జ. శ్రీ కృష్ణ దేవరాయలు

14. శ్రీ కృష్ణ దేవరాయల కీర్తిని కొనియాడిన పోర్చుగీస్ వర్తకుడు?

జ. డోమింగ్ ఫేయిజ్

15. భువన విజయం అంటే?

జ. పండితులను సత్కరించే సభ

16. శ్రీ కృష్ణ దేవరాయల రచనలు?

జ. ఆముక్త మాల్యద, జాంబవతీ పరిణయం

17. శ్రీ కృష్ణ దేవరాయల ఆస్థాన కవులు?

జ. అష్ట దిగ్గజాలు

18. హజార రామాలయాన్ని నిర్మించినవారు?

జ. శ్రీ కృష్ణ దేవరాయలు

19. తళ్లికోట యుద్ధం(క్రీ.శ.1565)ను ఏమని పిలుస్తారు?

జ. రాక్షస తంగడి యుద్ధం

20. తళ్లికోట యుద్ధంలో ఓడినవారు?

జ. రామరాజు(రామరాయలు)

21. తళ్లికోట్ట యుద్ధంలో కూటమిగా ఏర్పడిన సుల్తానులు?

జ. బీజాపూర్, గోల్కొండ, అహ్మద్‌నగర్ సుల్తాన్‌లు

22. విజయనగర సామ్రాజ్య వైభవాన్ని పొగిడిన విదేశీయులు?

జ. అబ్దుల్ రజాక్, న్యూనిజ్, నికోలో కాంటి, పేయిజ్

23. విజయనగర రాజులు విధించిన భూమి శిస్తు?

జ. పంటలో 1/3వ వంతు

24. ఏ కాకతీయ రాజు కాలం నుంచి వారి రాజధాని ‘అనుమకొండ’ అయ్యింది?

జ. ప్రోలరాజు

25. అనుమకొండ నుంచి రాజధానిని ఓరుగల్లుకు మార్చిన కాకతీయ రాజు?

జ. గణపతి దేవుడు

SAKSHI

26. కాకతీయుల్లో చివరివాడు?

జ. ప్రతాప రుద్రుడు

27. 'ఓరుగల్లు'కు సుల్తాన్‌పూర్ అని నామకరణం చేసినవాడు?

జ. జూనాఖాన్ (మహ్మద్ బీన్ తుగ్లక్)

28. ఏ ఢిల్లీ సుల్తాన్ కాలంలో 'ఓరుగల్లు' ముస్లింల పాలనలోకి వెళ్లింది?

జ. ఘియాసుద్దీన్ తుగ్లక్

29. నాయంకర వ్యవస్థను ప్రవేశపెట్టింది?

జ. కాకతీయులు

30. పాకాల చెరువును తవ్వించినవాడు?

జ. ప్రతాపరుద్రుడు

31. 'నీతిసారం' అనే గ్రంథాన్ని రాసిన కాకతీయ రాజు?

జ. కాకతి రుద్రుడు

32. 'ప్రతాపరుద్ర యశోభూషణం' రాసినవాడు?

జ. విద్యానాథుడు

33. హనుమకొండలో వేయి స్తంభాల గుడిని నిర్మించినవాడు?

జ. మొదటి ప్రతాపరుద్రుడు

34. గుణపతి దేవుడు నిర్మించిన దేవాలయం?

జ. రామప్ప దేవాలయం

35. విజయనగరాన్ని రోమ్‌తో పోల్చిన పోర్చుగీసు యాత్రికుడు?

జ. డోమింగో పెయిజ్

36. పెనుగొండను రాజధాని చేసుకొని పాలన సాగించినవాడు?

జ. సదాశివ రాయలు

37. 'సీమ' అనే పాలనా విభాగానికి అధిపతి?

జ. పారుపత్యగారు

38. ప్రజలపై పన్నుభారం విపరీతంగా వేసినవారు?

జ. విజయనగర రాజులు

SAKSHI

39. విజయనగర సామ్రాజ్యంలో బజార్లలో వజ్రాలు రాశులుగా పోసి అమ్మేవారని తెలిపిందెవరు?

జ. నికోలో కాంటీ

40. శ్రీ కృష్ణ దేవరాయల బిరుదు?

జ. ఆంధ్ర భోజుడు

41. బహ్మనీ రాజ్య స్థాపన చేసిన వాడు?

జ. హసన్ గంగూ(జాఫర్‌ఖాన్)

42. బహ్మనీ రాజ్యాన్ని ఎప్పుడు స్థాపించారు?

జ. క్రీ.శ.1347

43. బహ్మనీ సుల్తానుల రాజధానీ?

జ. గుల్బర్గా

44. హసన్ గంగూ పూర్తిపేరు?

జ. అల్లావుద్దీన్ హసన్ బహ్మన్‌షా

45. మహ్మద్ గవాన్ ఏ బహ్మనీ రాజు ప్రధాని?

జ. మూడవ మహ్మద్‌షా

46. బహ్మనీ రాజ్యం ఎన్ని రాజ్యాలుగా విడిపోయింది?

జ. 5 (బీరార్, బీదర్, బీజాపూర్, గోల్కొండ, అహ్మద్ నగర్)

47. మూడో మహ్మద్ కాలంలో బహ్మనీ రాజ్యంలో పర్యటించిన రష్యా వర్తకుడు?

జ. నికటీన్

48. బహ్మనీ సుల్తానుల ప్రసిద్ధి చెందిన నిర్మాణం గోల్‌గుంబజ్ ఎక్కడ ఉంది?

జ. బీజపూర్

SAKSHI